నేడు కరెంట్ ఉండని ప్రాంతాలు

మేడ్చల్: రావల్‌కోల్ సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా నేడు పలు ప్రాంతాలలో కరెంట్ సరఫరా ఉండదని ఏఈ రాంబాబు తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలోని అన్నీ ఫీడర్లలో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ తెలిపారు.
మేడ్చల్: మేడ్చల్ సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా నేడు పలు ప్రాంతాలలో కరెంట్ సరఫరా ఉండదని ఏఈ రాంబాబు తెలిపారు. పట్టణంలోని వివిధ కాలనీలలో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ తెలిపారు. పట్టణంలోని బాలాజీనగర్, కంట్రీ క్లబ్, జ్యోతినగర్, ఎన్‌జీఓ కాలనీ, కెఎల్‌ఆర్ 1,2,3,సూర్యనగర్, కింది బస్తీ, మార్కెట్ ప్రాంతం, ఎన్‌హెచ్ 44 పరిసరాలలో కరెంట్ సరఫరా ఉండదని తెలిపారు.

నేడు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

మేడ్చల్‌రూరల్: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శుక్రవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ మద్దుల లక్ష్మిశ్రీనివాస్‌రెడ్డి, వివిధ పార్టీల అధ్యక్షులు తెలిపారు.

రోడ్డు నిర్మాణం కోసం వినతి



మేడ్చల్: మేడ్చల్ రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి నుంచి రాయిలాపూర్ వరకు నూతన రోడ్డు నిర్మాణం చేయాలని ఎంపీ ఈటల రాజేందర్‌ను మున్సిపల్ బీజేపీ నాయకులు కోరారు. అండర్ పాస్ నుంచి రాయలాపూర్ వరకు నూతనంగా రోడ్డు నిర్మించాలని, రాయిలాపూర్-గౌడవెల్లి రోడ్డు మధ్యలో గల కల్వర్టు నిర్మాణం చేయాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో గిర్మాపూర్ కౌన్సిలర్ లావణ్య హన్మంత్‌రెడ్డి, పట్టణ బీజేపీ అధ్యక్షురాలు శైలజ హరినాథ్, మాజీ అధ్యక్షులు ఆంజనేయులు, నాయకులు రవీందర్‌రెడ్డి, రాఘవరెడ్డి, విష్ణుగౌడ్, వంశీరెడ్డి తదితరులు ఉన్నారు.

సీసీ రోడ్డు పనులకు భూమి పూజ



రోడ్డు పనులకు భూమి పూజ చేస్తున్న కౌన్సిలర్ సబిత

కీసర: నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు ఈశ్వరీపురి కాలనీలో సీసీ రోడ్డు పనులకు స్థానిక కౌన్సిలర్ గూడూరు సబిత ఆంజనేయులుగౌడ్ గురువారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రూ. 7 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులు చేపట్టామన్నారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ క్రిష్ణారెడ్డి, శైలజ మధుగౌడ్, జైపాల్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, రమేష్, యాదగిరి, కాలనీవాసులు వెంకటేశ్వర్‌రెడ్డి, విక్రమ్, బాలకృష్ణ, కుమార్, శ్రీరామ్, మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి



ఆటల పోటీలను ప్రారంభిస్తున్న చైర్మన్ చంద్రారెడ్డి

కీసర: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. గురువారం నాగారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా చంద్రారెడ్డి పాల్గొని ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యానికి దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో స్కూల్ హెచ్‌ఎం రాములు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లారీ అసోసియేషన్ అధ్యక్షుడిగా బలవంతరెడ్డి

అల్వాల్: అల్వాల్ లోతుకుంట లారీ అసోసియేషన్ కమిటీ అధ్యక్షుడిగా నల్ల బలవంతరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ.. లారీ అసోసియేషన్ అభివృద్ధికి కృషిచేస్తానని తెలిపారు. ముందుగా గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

ఘనంగా నేతాజీ జయంతి



గౌడవెల్లిలో నేతాజీకి నివాళులర్పిస్తున్న నేతలు



గిర్మాపూర్ పాఠశాలలో.. నివాళులర్పిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

మేడ్చల్: స్వాతంత్రం సమర యోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని మేడ్చల్, మున్సిపాలిటీలో మండలంలోని వివిధ గ్రామాలలో నాయకులు, యువకులు గురువారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని వివేకానంద విగ్రహం వద్ద, అంబేడ్కర్ విగ్రహం వద్ద నేతాజీ చిత్రపటం ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ కార్యాలయంలో, రాయిలాపూర్, గిర్మాపూర్, గౌడవెల్లి గ్రామాలలో వివిధ గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలో నేతాజీకి బీజేపీ నాయకులు, బీఆర్‌ఎస్, కాంగ్రెస్ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు నేతాజీ గొప్పతనాన్ని దేశ భక్తిని వివరించారు. కార్యక్రమంలో నాయకులు మల్లికార్జున్‌స్వామి, మున్సిపల్ చైర్ పర్సన్ దీపికనర్సింహారెడ్డి, వివిధ యువజన సంఘాల యువకులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్‌లో..
మున్సిపాలిటీలోని ఘనాపూర్ పవర్ గ్రిడ్ వద్ద సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ బీ–బ్లాక్ అధ్యక్షుడు మహేష్‌గౌడ్, మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రూప్‌సింగ్, మాజీ ఉప సర్పంచులు సత్తయ్యగౌడ్, పరమేష్‌గౌడ్, కాంగ్రెస్ మున్సిపల్ ఉపాధ్యక్షులు గోవర్ధన్‌గౌడ్, నర్సింహా, గ్రామశాఖ అధ్యక్షుడు రాజుగౌడ్, నాయకులు మల్లేష్‌గౌడ్, పరమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్‌రూరల్‌లో..
గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీతో పాటు మండలంలోని గ్రామాల్లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి నిర్వహించారు. రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు చంద్రబోస్ విగ్రహానికి, పలు చోట్ల ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గుండ్లపోచంపల్లిలో బీజేపీ జిల్లా అధ్యక్షులు విక్రంరెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు కావేరి శ్రీధర్, కౌన్సిలర్ మల్లికార్జున్ ముదిరాజ్, బీజేపీ నాయకులు నివాళులర్పించారు.



ఘనాపూర్‌లో.. నేతాజీ జయంతి వేడుకల్లో మహేష్‌గౌడ్, గోపాల్‌రెడ్డి తదితరులు



గుండ్లపోచంపల్లిలో.. నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



కీసరలో.. నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకుడు రాహుల్‌రెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్‌లో ముగ్గుల పోటీలు

హాజరైన 16 విభాగాల మహిళా ఉద్యోగులు



సాక్షి, సిటీ బ్యూరో: జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా గురువారం మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ' ఓటరు దినోత్సవము' ప్రాముఖ్యతను పెంపొందించుకొనుటగాను కలెక్టర్ కార్యాలయంలోని అన్నీ విభాగాల మహిళా ఉద్యోగులకు ముగ్గుల పోటీల కార్యక్రమం నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీల్లో 16 విభాగాలకు సంబంధించిన మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. ఇందులో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, జిల్లా మహిళా సమాఖ్య, జిల్లా పంచాయితీ శాఖ, రెవిన్యూ, పశుసంవర్ధక శాఖ, ఆరోగ్యశాఖ, స్త్రీ, దివ్యాంగుల సంక్షేమ శాఖల మహిళా ఉద్యోగులు హాజరయ్యారు. జిల్లా అధికారులు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించి ముగ్గులను పరిశీలించి మొదటి ప్రాధాన్యతలో పశుసంవర్ధక శాఖ,



రెండో ప్రాధాన్యతలో రెవిన్యూ శాఖ, మూడో ప్రాధాన్యతలో గ్రామీణాభివృద్ధి సంస్థలకు విజేతలుగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణీ



మౌలాలి: మౌలాలి డివిజన్ పరిధిలోని లబ్ధిదారులకు సీఎం రిలీఫ్‌ఫండ్ మంజూరు కాగా.. గురువారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి వారికి చెక్కులు అందజేశారు. నాయకులు అమీనుద్దీన్, సంతోష్‌నాయుడు, రాజశేఖర్‌రెడ్డి, సాయి తదితరులున్నారు.

యుద్ధప్రాతిపదికన వంతెన పనులు చేపట్టాలి

ఘట్‌కేసర్: మున్సిపాలిటీలో నిర్మిస్తున్న రైల్వే వంతెన పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తేవాలని మున్సిపల్ చైర్ పర్సన్ పావనీజంగయ్య అన్నారు. గురువారం రోడ్డు భవనాల శాఖ ఏఈ రంజిత్‌తో కలిసి పట్టణంలో జరుగుతున్న రైల్వే వంతెన పనులు పరిశీలించారు. వంతెన పనులు శరవేగంగా జరుగుతున్నాయని త్వరలో పనులు పూర్తి చేస్తామని ఏఈ తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు ముత్యాలుయాదవ్, ఉపాధ్యక్షుడు నాగరాజ్‌ముదిరాజ్, యూత్ కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు సంజీవరెడ్డి, జంగయ్య యాదవ్, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.



వంతెన పనులు పరిశీలిస్తున్న చైర్ పర్సన్ పావనీజంగయ్య

'ఏకశిలానగర్ 149 ఎకరాల్లో విస్తరించింది'



సమావేశంలో మాట్లాడుతున్న ఏకశిలానగర్ అసోసియేషన్ అధ్యక్షుడు శివారెడ్డి

పోచారం: ఏకశిలానగర్ అంటేనే 149 ఎకరాల్లో విస్తరించిన ప్రాంతమని ఏకశిలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చెరుకు శివారెడ్డి స్పష్టం చేశారు. గురువారం ఈ వెంచర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..1985వ సంవత్సరంలో ఈ ప్రాంతమంతా వెంచర్‌గా ఏర్పడినప్పుడు..2003లో వ్యవసాయ భూమి ఎక్కడ నుండి వచ్చిందని ప్రశ్నించారు. ఈ వెంచర్ 64 ఎకరాల 36 గుంటలకు పరిమితం కాదని, 149 ఎకరాల్లో విస్తరించిందని చెప్పారు. మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ..ప్లాట్ల యజమానులు పడుతున్న ఇబ్బందులను తెలుసుకొని ఎంపీ ఈటల రాజేందర్ చలించిపోయారన్నారు. స్థానికులను భయభ్రాంతులకు గురిచేస్తున్న వ్యక్తులు ఈటల కంట పడటంతో చేయి చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ప్లాట్లలోకి రానీయకుండా ఓనర్లను అడ్డుకుంటున్న షబ్బీర్, జాఫర్ అనే వ్యక్తులు సీఎం రేవంత్‌రెడ్డితో దిగిన ఫొటోలను చూపిస్తూ.. ప్లాట్లను కబళించేందుకు ఎవరెవరు ఎలాంటి కుట్రలు చేస్తున్నారో త్వరలో బహిర్గతం చేస్తామన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలతో పాటు ప్లాట్ల యజమానులు పాల్గొన్నారు.

వెంచర్‌ను సందర్శించిన సీపీఎం నాయకులు
ఏకశిలానగర్ వెంచర్‌ను సీపీఎం నాయకులు గురువారం సందర్శించారు. ప్లాట్ల యజమానులకు అండగా ఉంటామని సీనియర్ నాయకుడు చింతల యాదయ్య, సీపీఎం మండల కార్యదర్శి సబిత ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

బ్రిడ్జి నిర్మాణ పనుల పరిశీలన



మేడ్చల్: మేడ్చల్ మండల పరిధిలోని మేడ్చల్, గౌడవెల్లి, గుండ్లపోచంపల్లిలో నిర్మిస్తున్న రైల్వే అండర్ పాస్ బ్రిడ్జిల నిర్మాణ పనులను అధికారులు గురువారం పరిశీలించారు. రైల్వే శాఖ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. విద్యుత్ లైన్‌ల నిర్మాణం, నిర్మాణ పనుల తీరును పరిశీలించి పనులను గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు. పనులను త్వరగా పూర్తి చేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలని కాంగ్రెస్ నాయకుడు సురేందర్ ముదిరాజ్ అధికారులను కోరారు.

నిధులు మంజూరు చేయండి

మల్లాపూర్: డివిజన్ పరిధిలోని రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని గురువారం జీహెచ్‌ఎంసీ నగర మేయర్ గద్వాల విజయలక్ష్మికి మల్లాపూర్ కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి వినతిపత్రం అందజేశారు. ఓల్డ్ మల్లాపూర్‌లో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, నిధులు మంజూరు చేయాలని మేయర్‌ను కార్పొరేటర్ కోరారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

మేడ్చల్‌రూరల్: గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మునీరాబాద్ గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్‌ఐ అశోక్ తెలిపిన వివరాల ప్రకారం.. మునీరాబాద్ గ్రామ పరిధిలోని జేబీ హోమ్స్‌లో గుర్తుతెలియని చిన్నపాటి బురద గుంతలో మరణించి ఉండటాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతుడు 40–45 ఏళ్ల మధ్య వయస్సు కలిగి ఉంటాడని, మృతదేహం పక్కన ఓ బక్కెట్ ఉండడం, సమీపంలో పశువుల పాకలు, వ్యవసాయ పొలం ఉండడంతో మృతుడు కాలుజారి బురదలో పడి మరణించి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు.

ఆధునిక విద్యావనరులు అందిస్తాం



జర్మన్ వర్సిటీ బృందంతో కేపీఆర్ఐటీ చైర్మన్ కొమ్మూరి ప్రతాపరెడ్డి తదితరులు

ఘట్‌కేసర్: గ్లోబల్ ప్రాముఖ్యత గల విద్యా వాతావరణాన్ని సృష్టించి ఆధునిక విద్యావనరులు విద్యార్థులకు అందిస్తామని జర్మన్ వర్సిటీ తెలంగాణ స్టేట్ హెడ్ శ్రీకాంత్ కొల్లా, తెలంగాణ ప్రోగ్రామ్ హెడ్ ఉదయ్ కాంత్ అన్నారు. మున్సిపాలిటీలోని ఘనాపూర్ కొమ్మూరి ప్రతాపరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల(కేపీఆర్ఐటీ)ను జర్మన్ వర్సిటీ బృందం సభ్యులు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యావిశిష్టత, గ్లోబల్ సహకారం పెంపొందించుకునేందుకు, విద్యార్థులు, అధ్యాపకులకు వినూత్న అవకాశాలు అందించే అంశాలపై చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఆధునిక ప్రమాణాలకు అనుగుణంగా విద్యార్థులు అంతర్జాతీయ అనుభవం పొందేందుకు ఒప్పందం తోడ్పడుతుందన్నారు. కార్యక్రమంలో కేపీఆర్ఐటీ చైర్మన్ కొమ్మూరి ప్రతాపరెడ్డి, వైస్ చైర్మన్ కొమ్మూరి ప్రశాంత్, డైరెక్టర్ సుధీర్ ప్రేమ్‌కుమార్, ప్రిన్సిపాల్స్ రవీంద్ర ఎక్లార్కర్, శ్రీనివాస్‌రెడ్డి, ప్రొఫెసర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు



ఘట్‌కేసర్‌లో.. మాట్లాడుతున్న చైర్ పర్సన్ పావనీజంగయ్య

ఘట్‌కేసర్: అర్హులై స్థలమున్న వారికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తుందని మున్సిపల్ చైర్ పర్సన్ పావనీజంగయ్య అన్నారు. మున్సిపాలిటీలోని 13, 14, 16, 17వ వార్డులో గురువారం నిర్వహించిన వార్డు సభకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇంటి స్థలం ఉన్నవారు ఇంటిని నిర్మించుకోవడానికి ప్రభుత్వం రూ. 5 లక్షలు అందజేస్తుందన్నారు. రేషన్ కార్డులు లేనివారు, పాత కార్డుల్లో పేర్లు లేనివారు నమోదు చేయించుకోవడానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్, వైస్ చైర్మన్ మాధవరెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్లు వసంత, ఆంజనేయులుగౌడ్, నర్సింగ్‌రావు, జహంగీర్, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షప్రధాన కార్యదర్శి ముత్యాలుయాదవ్, రాధాకృష్ణ ముదిరాజ్, మున్సిపల్ ఉపాధ్యక్షుడు నాగరాజ్‌ముదిరాజ్, డీసీసీ కార్యదర్శి ఆంజనేయులు యాదవ్, యూత్ కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు సంజీవరెడ్డి, జంగయ్య యాదవ్, ఫయూమ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఎండీఏ మాస్టర్ ప్లాన్‌ను మళ్లీ సమీక్షించాలి



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ అధ్యక్షుడు డాక్టర్ మల్లారెడ్డి

సుల్తాన్‌బజార్: హెచ్‌ఎండీఏ మాస్టర్ ప్లాన్‌ను పున: సమీక్షించి కొత్త జోన్లను నిర్ణయించాలని మల్కాజ్‌గిరి–మేడ్చల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు డాక్టర్ మల్లారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. హెచ్‌ఎండీఏ పరిధిలో ఏడు జిల్లాలు, 70 మండలాలు, 849 గ్రామాలకు స్థానిక సంస్థలతో సమన్వయం ఉండేలా కృషి చేయాలన్నారు. అక్రమ నిర్మాణాలను అరికట్టాలని కోరారు. రోడ్ల నిర్మాణం నత్తనడకగా నడుస్తోందని ఆయన ఆరోపించారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కనీసం ఐదు ఎకరాల భూమి ఉన్న రైతులు జోన్లు మార్చుకునే సేచ్ఛనివ్వాలన్నారు. జోన్ల మార్పిడి సులభతరం చేయాలని, రింగ్‌రోడ్డు లోపల ఉన్న రైతుల భూములన్నిటిని రెసిడెన్షియల్ జోన్లుగా మార్చాలన్నారు. హెచ్‌ఎండీఏ ఆదాయంలో కనీసం సగం ఆదాయం స్థానిక సంస్థలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఘట్‌కేసర్, గౌడవెల్లి, నాగులపల్లి, శంషాబాద్ వద్ద ఔటర్ రింగ్‌రోడ్స్ రైల్వే లైన్లు వచ్చిన ప్రదేశాలలో వంతెనలు నిర్మించాలని కోరారు. ఈ డిమాండ్లపై త్వరలోనే సంబంధిత అధికారులను కలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ, నాయకులు విఘ్నేశ్వర్, అంజన్ కుమార్, కొమరయ్య, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

బోడుప్పల్: కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అన్నారు. బోడుప్పల్‌లో గురువారం 21,22,23,24,25,26,27,28 డివిజన్లలో నిర్వహించిన వార్డు సభలను కమిషనర్ రామలింగం, టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్‌యాదవ్‌తో కలిసి మేయర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తామన్నారు. డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతికిశోర్‌గౌడ్, కార్పొరేటర్లు నర్సింహారెడ్డి, చీరాల నర్సింహ్మా, రాసాల వెంకటేశ్‌యాదవ్, రమావెంకటేశ్‌యాదవ్ పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

బోడుప్పల్: మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అన్నారు. బోడుప్పల్‌లో రూ. 9.28కోట్లతో 1,2,3,4,6,7,925,26వ డివిజన్‌లో పలు అభివృద్ధి పనులకు ఆయన కమిషనర్ రామలింగం, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతికిశోర్‌గౌడ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తాను మేయర్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత రూ. 45 కోట్లతో రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ పనులు చేపట్టినట్లు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్పొరేటర్లు పోగుల నర్సింహారెడ్డి, కొత్త లక్ష్మీరవిగౌడ్, జంగయ్యయాదవ్, కొత్త చందర్‌గౌడ్, శోభారాణివెంకటేష్‌గుప్తా, మాజీ వార్డు సభ్యులు కొత్త ప్రభాకర్‌గౌడ్, కుర్రి శివశంకర్ పాల్గొన్నారు.

గంజాయి పట్టివేత.. నలుగురి అరెస్ట్

కీసర: నలుగురు వ్యక్తులను గంజాయి కేసులో ప్రత్యేక ఆపరేషన్ బృందం అరెస్ట్ చేసింది. సీఐ వెంకటయ్య తెలిపిన ప్రకారం.. కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని బండ్లగూడలో మోడీ బిల్డర్స్ లోటస్ అపార్ట్‌మెంట్‌లో గంజాయి విక్రయిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందడంతో ఎస్ఓటీ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో గంజాయి విక్రయిస్తున్న వ్యక్తితో పాటు కొనుగోలు చేస్తున్న ముగ్గురు వ్యక్తులు పోలీసులకు చిక్కారు. వీరిలో గంజాయి విక్రేత రోహిత్, కొనుగోలుదారులు సాయి కిరణ్, వరుణ్‌చారి, లక్ష్మణ్‌గౌడ్ ఉన్నారు. వీరి నుంచి 1.3 కేజీల గంజాయి, 100 గ్రాముల చెరస్, నాలుగు ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కోర్టు ద్వారా రిమాండ్ చేశారు.

మూడో రోజూ కొనసాగిన వార్డు సభలు



12వ వార్డులో.. మంజూరు పత్రాలు అందజేస్తున్న నాయకులు, ప్రజా ప్రతినిధులు,



వార్డు సభలో అధికారులు, ప్రజలు

మేడ్చల్: ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల ఎంపిక, ఎంపికైన లబ్ధిదారుల జాబిత విడుదల కోసం నిర్వహిస్తున్న వార్డు గ్రామ సభలు మేడ్చల్ మున్సిపాలిటీలోని వివిధ వార్డులలో, మండలంలోని వివిధ గ్రామాలలో 3వ రోజైన గురువారం కొనసాగాయి. అధికారులు, కౌన్సిలర్లు సభలలో పాల్గొని జాబితాలను విడుదల చేశారు. పలు గ్రామాలలో గ్రామ సభలలో రసాబాసలు చోటు చేసుకున్నాయి. శ్రీరంగవరం, నూతన్‌కల్, ఘనాపూర్ తదితర గ్రామాలలో పథకాల లబ్ధిదారుల ఎంపికపై గ్రామస్థులు నిలదీయడంతో పలు సభలు గందరగోళంగా నడిచాయి. అర్హులను ఎంపిక చేయలేదని, గ్రామాల్లో నివాసముండని వారిని ఎంపిక చేశారని అధికారులను నిలదీశారు. ప్రజాపాలనలో భాగంగా పట్టణంలోని 20 వార్డులో నిర్వహించిన వార్డు సభలలో ఆమె పాల్గొని సభలను ప్రారంభించారు. సభలలో కౌన్సిలర్లు మర్రి శ్రీనివాస్‌రెడ్డి, కమిషనర్ నాగిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

మేడ్చల్‌రూరల్‌లో..
ప్రజాపాలనలో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా, కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాల అమలుకు గాను గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో చేపడుతున్న వార్డు సభలు గురువారం 3వ రోజూ కొనసాగాయి. మున్సిపాలిటీ పరిధిలోని 8,13,14,15 వార్డులలో అధికారులు, కౌన్సిలర్ల ఆధ్వర్యంలో వార్డు సభలు నిర్వహించి అర్హులైన లబ్ధిదారుల జాబితాను విడుదల చేశారు. జాబితాలో పేర్లు లేని వారి నుంచి దరఖాస్తులు స్వీకరించారు. వార్డు సభల్లో మున్సిపల్ చైర్ పర్సన్ మద్దుల లక్ష్మిశ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ ప్రభాకర్, కౌన్సిలర్లు మల్లికార్జున్ ముదిరాజ్, హేమంత్‌రెడ్డి, అధికారులు, నాయకులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.